



19 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం19 డిసెంబర్ 2025


# ప్రమాణ స్వీకారానికి ముందే పెత్తనం?

⇨గ్రామపంచాయతీల్లో అత్యుత్సాహం

⇨ మార్పులుచేర్పులపై చర్చ



**కొండాపూర్ మేజర్ న్యూస్**

గ్రామాల్లో ప్రమాణ స్వీకార సందడి మొదలైంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు ఈ నెల 22న జరిగే ప్రమాణ స్వీకారానికి సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ భవనాల్లో రంగులు, మరమ్మత్తులు, ఫర్నిచర్ ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి.

వాస్తు పేరిట భవనాల్లో మార్పులు!

కొన్ని గ్రామపంచాయతీల్లో మాత్రం వాస్తు దోషం ఉందంటూ పంచాయతీ భవనాల్లో మార్పులు చేర్పులు చేపడుతున్నారు

అనుకూలంగా లేని గోడలు తొలగించడం, కిటికీలు, ముఖద్వారాల మార్పులు చేయించడం వంటి పనులు జరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.

ప్రమాణ స్వీకారానికి ముందే పనులా?

పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయకుండానే,

మిగతా 2 లో..

## మూడు రోజుల్లో ప్రతిపాదనలు

# సిద్ధం చేయండి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

◆జగ్గారెడ్డి సమక్షం లో సెక్రటేరియట్ లో జరిగిన రివ్యూ

◆సమావేశం లో అధికారులను ఆదేశించిన

◆ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



. రూ.101 కోట్లతో గంగ కత్వ కాలువ ఆధునీకరణ తో పాటు సంగారెడ్డి నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో చెరువులకు మరమ్మత్తులు, చెక్ డ్యాం ల నిర్మాణానికి ప్రతిపాదనలు పనుల

మిగతా 2 లో..



మిగతా 2 లో..

# గీతంలో అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతపై జాతీయ సెమినార్ ప్రారంభం

# గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తి

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**



మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

.....ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.విజయవంతం చేయడంలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు, ఎన్నికల విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సిబ్బందికి, పోలీస్ యంత్రాంగానికి, పాత్రికేయులకు అభినందనలు.

***రాష్ట్రంలో 89.37 పోలింగ్ శాతంతో 5వ స్థానం మెదక్***

మిగతా 2 లో..

# విద్యతో పాటు క్రీడలలో రాణించాలి

⇨ పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్.

⇨సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలలో విద్యతో పాటు క్రీడల్లో ప్రత్యేక శిక్షణ.

⇨సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు 35 విభాగాలకు చెందిన ప్రత్యేక కోచ్ లతో క్రీడల్లో శిక్షణ.

⇨రాష్ట్రస్థాయి 11వ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

క్రీడలు వ్యక్తిని ఉన్నతంగా తీర్చిదిద్దడమే కాకుండా, మానసిక-శారీరక ఒత్తిడిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం పటాన్ చెరు మండలం లోని ఇస్నాపూర్ తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ( టి జి ఎస్ ఆర్ ఇ ఐ ఎస్ ) లో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గురుకుల పాఠశాలలో జాతీయ జెండాతో పాటు స్పోర్ట్స్ ఫ్లాగ్‌ను ఆవిష్కరించారు. క్రీడాకారులతో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు .రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి 11వ స్పోర్ట్స్ మీట్‌కు సంగారెడ్డి జిల్లా వేదిక కావడం ఎంతో సంతోషకరమన్నారు. .

మిగతా 2 లో..

## మౌలిక సదుపాయాలు గాలికొదిలి....

# బిల్డర్ల దందా....




8 లో..

# విద్యతో పాటు క్రీడలలో రాణించాలి



(మొదటి పేజీ తరువాయి..)

నిత్యజీవితంలో ముఖ్యంగా అమ్మాయిలకు క్రీడలు, ఫిట్నెస్ అత్యంత అవసరమని తెలిపారు. పాఠశాల, కళాశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడల్లో ప్రావీణ్యం సాధించిన క్రీడాకారులు విద్య, ఉద్యోగాలు మాత్రమే కాకుండా జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. మూడు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జిల్లాలో జరగడం హర్షించదగ్గ విషయం అన్నారు. క్రీడా పోటీల నియమ నిబంధనల ప్రకారం విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడల ద్వారా అమ్మాయిలు శారీరక-మానసిక దృఢత్వాన్ని పొందించుకోవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, క్రీడాశాఖలు అన్ని క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపుతో వచ్చే పతకాలు మాత్రమే గొప్పవి కాదని, క్రీడల్లో పాల్గొనడమే నిజమైన విజయమని విద్యార్థులకు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులకు మూడు రోజుల పాటు జరిగే స్పోర్ట్స్ మీట్‌లో అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వివిధ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలను కళాశాలల్లో చదివే విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు 35 విభాగాలకు చెందిన నిష్ణాతులైన కోచులతో విద్యార్థులకు వారికి ఆసక్తి ఉన్న క్రీడలలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాటిలో అర్హత గల పీఈటీలు, పీడీలు, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో గురుకుల కోఆర్డినేటర్ కల్పన, పటాన్ చెరు తహసీల్దార్ రంగారావు , అధికారులు, ప్రిన్సిపాళ్లు, పీఈటీలు, పీడీలు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు



# గీతంలో అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతపై జాతీయ సెమినార్ ప్రారంభం

## ముఖ్య అతిథిగా పాల్గొని, కీలకోపన్యాసం చేసిన డీఆర్ డీవో పూర్వ శాస్త్రవేత్త డాక్టర్ జి.రామగురు



**పటాన్ చెరు మేజర్ న్యూస్....**

భారత వైమానిక దళం సహకారంతో హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతలో పురోగతి అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ గురువారం విజయవంతంగా ప్రారంభమైంది. ఐఐటీ హైదరాబాదులోని డీఆర్ డీవో-ఇండస్ట్రీ-అకాడెమియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (డీఐఏ సీవోఈ) డైరెక్టర్ డాక్టర్ జి. రామగురు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం చేశారు. రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్ డీవో)లో తన 35 ఏళ్ల అనుభవాన్ని ఆధారంగా చేసుకుని, నిర్మాణాత్మక నిధులు, సహకారం ద్వారా దేశవ్యాప్తంగా రక్షణ ఆధారిత పరిశోధన, ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడంలో విద్యాసంస్థల కీలక పాత్రను డాక్టర్ రామగురు ప్రముఖంగా ప్రస్తావించారు. అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతలలో పురోగతి జాతీయ భద్రత, వ్యూహాత్మక స్వావలంబనకు కీలకమైన స్తంభాలు అని డాక్టర్ రామగురు స్పష్టీకరించారు. స్వదేశీ ఉపగ్రహాలను ప్రయోగించడం నుంచి అధునాతన క్షిపణి, నిఘా వ్యవస్థలను అభివృద్ధి చేయడం వరకు భారతదేశం యొక్క ప్రయాణంతో సహా, సాంప్రదాయ భూమి, వాయు, నావికా కార్యకలాపాలతో పాటు సైబర్ భద్రత, అంతరిక్ష యుద్ధంతో సహా ఆధునిక యుద్ధ రంగాల గురించి ఆయన వివరించారు. అగ్ని క్షిపణి కార్యక్రమంలో సభ్యుడు డాక్టర్ రామగురు, భారతదేశం యొక్క నిరోధక సామర్థ్యాలు, కౌంటర్-డ్రోన్ వ్యవస్థలు, క్షిపణి రక్షణ చొరవలు, యూఏవీ అభివృద్ధి, స్వదేశీ రక్షణ కార్యకలాపాలతో సహా ఇటీవలి సాంకేతిక విజయాల గురించి మాట్లాడారు. డీఆర్ డీవో-అభివృద్ధి చేసిన సాంకేతికతల విజయాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఆత్మనిర్భర్ భారత్ కు అనుగుణంగా వాటిని అనుసంధానించారు. భారతదేశ రక్షణ, అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో స్కైరూట్ వంటి ప్రైవేటు స్పేస్ స్టార్టప్ ల పెరుగుతున్న సహకారాన్ని గుర్తించారు. సంకలిత తయారీ, అధునాతన పదార్థాలు, అల్ట్రా-హై-ఆల్టిట్యూడ్ ఆయుధాలు, హైపర్ సోనిక్ వ్యవస్థలు, తీవ్ర పరిస్థితులను తట్టుకోగల అధిక ఉష్ణోగ్రత పదార్థాల వంటి భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న రంగాలపై దృష్టి సారించే ఐఐటీ హైదరాబాదు యొక్క తొమ్మిది సాంకేతిక ప్రోత్సాహకాలను డాక్టర్ రామగురు వివరించారు. విద్యా సంస్థల పాత్రను నొక్కి చెబుతూ, యూఏవీలు, డ్రోన్లు, క్షిపణి వ్యవస్థలలో ఆవిష్కరణ విద్యా ప్రాంగణాలలో పెంపొందించే ఉత్సుకత, సృజనాత్మకతతో ప్రారంభమవుతుందని డాక్టర్ రామగురు వ్యాఖ్యానించారు. ధైర్యం, ఊహ, క్రమశిక్షణ, శ్రేష్ఠతకు నిబద్ధత పెంపొందించుకోవాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. తన గురువు శ్రీ రవిశంకర్ ను ఉటంకిస్తూ, యువ ఇంజనీర్లు ఊహను క్రమశిక్షణ, స్వేచ్ఛతో సమతుల్యం చేసుకోవాలన్నారు. సరైన సమయంలో, ఎంతో ఉపయుక్తమైన చర్చాగోష్ఠిని నిర్వహిస్తున్న గీతంను ఆయన అభినందించారు. విద్య, ఆవిష్కరణలపై దృష్టి పెట్టి, దేశ పురోగతికి అర్థవంతంగా దోహదపడేలా విద్యార్థులను ప్రేరేపించారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల, చర్చాగోష్ఠి కన్వీనర్ ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్, సమన్వయకర్త డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ గాంధీ, కెప్టెన్ అంబరీష్, భారత వైమానిక దళానికి చెందిన వింగ్ కమాండర్ మనోహరన్, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ పూర్వ శాస్త్రవేత్త డాక్టర్ శేషగిరిరావుతో సహా పలువురు విశిష్ట వక్తలు ఈ రెండు రోజుల సెమినార్ లో ఉపన్యసించనున్నారు.



# ప్రమాణ స్వీకారానికి ముందే పెత్తనం?

(మొదటి పేజీ తరువాయి..)

అధికారికంగా ఎలాంటి తీర్మానాలు జరగకుండానే మార్పులు చేయడం ఎంతవరకు సమంజసం? అనే ప్రశ్నలు గ్రామాల్లో తలెత్తుతున్నాయి. అత్యుత్సాహమా? లేక అధికార దుర్వినియోగానికి తొలి అడుగులా? అని స్థానిక నేతలు చర్చించుకుంటున్నారు.

'మేమే గెలిపించాం మాదే పెత్తనం' ప్రచారం

రిజర్వేషన్ ఉన్న గ్రామాల్లో ఆర్థిక బలం, ప్రజాబలం ఉన్న నేతలు వార్డ్ మెంబర్లుగా పోటీ చేసి ఉపసర్పంచులుగా ఎన్నికయ్యారు.

"మా వల్లే సర్పంచ్ గెలిచారు మా మాటే వినాలి" అంటూ పెత్తనం చెలాయిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రజా సమస్యలకంటే వ్యక్తిగత ప్రయోజనాలా? ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే, గ్రామ సమస్యల పరిష్కారంపైనే దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. కానీ ప్రమాణ స్వీకారానికి ముందే తమకు అనుకూలంగా పనులు చేయించుకోవడమేంటని ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రమాణ స్వీకారం తర్వాతైనా గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టాలి ప్రమాణ స్వీకారం కార్యక్రమం అనంతరం కొత్త పాలకవర్గం గ్రామ సమస్యలపై దృష్టి సారించాలని ప్రజలు ఆశిస్తున్నారు. అభివృద్ధి, పారదర్శక పాలనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరుతున్నారు.ם

# మూడు రోజుల్లో ప్రతిపాదనలు సిద్ధం చేయండి

(మొదటి పేజీ తరువాయి..)

వివరాలు 15 కిలో మీటర్ల మేర గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు 37 కోట్లు సదాశివ పేట మండలం లో 30 చెరువుల మరమ్మత్తులకు లి10.72 కోట్లు సంగారెడ్డి మండలంలో 18 చెరువుల మరమ్మత్తులకు రూ.9.15 కోట్లు కంది మండలం లో 15 చెరువులకు రూ.8.07 కోట్లు కొండాపూర్ మండలం లో 4 చెరువులకు రూ.4.16 కోట్లు సదాశివ పేట మండలం లోని నంది వాగు, గంగ కత్వ వాగుపై చెక్ డ్యాం ల నిర్మాణం కోసం 32 కోట్లు .నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ ఆధునీకరణకు జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల చొరవ తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం తో బీజం పడింది. గురువారం సెక్రటేరియట్ లో జగ్గారెడ్డి సమక్షం లో నీటి పారుదల మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నీటి పారుదల శాఖా ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. గంగ కత్వ కాలువ ఆధునీకరణ పనులతో పాటు, సంగారెడ్డి నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లోని 80 చెరువులకు మరమ్మత్తులు, చెక్ డ్యాం ల నిర్మాణానికి మూడు రోజుల లో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గంగకత్వ కాలువ ఆధునీకరణ పూర్తయితే సంగారెడ్డి నియోజకవర్గం లో 33 చెరువులకు నీరందించడం తో పాటు, 1500 ఎకరాల ఆయకట్టు కు సాగు నీరు అందించవచ్చని ఈ సందర్భంగా మంత్రి కి జగ్గారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సి అమ్జాద్ హుస్సేన్, ఎస్.ఈ శ్రీనివాస్, డీ ఈ బాలగనేశ్ లు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తి

(మొదటి పేజీ తరువాయి..)

పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లోనూ విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అధికారులకు, ఎన్నికల విధులలో పాల్గొను ఉపాధ్యాయులకు పోలింగ్ సిబ్బందికి, పోలీస్ శాఖకు అభినందనలు తెలిపారు.

**మెదక్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు..**

జిల్లాలో మూడు దశలుగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తవడం ప్రజల సహకారం వల్లనే సాధ్యమైందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ప్రజలు చూపిన బాధ్యతాయుత ప్రవర్తన ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో నిర్వహించినరెండో సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్ విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యిందని అన్నారు. జిల్లాలో మొత్తం మూడు దశల్లో జరిగిన పోలింగ్ ను కలుపుకొని 89.37%. ప్రజలు పోలింగ్లో పెద్ద ఎత్తున పాల్గొని జిల్లాను రాష్ట్రంలో ఐదవ స్థానంలో నిలపడం గర్వించదగ్గ అంశం అని అన్నారు విజయవంతం చేయడంలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, పోలీస్ యంత్రాంగానికి, పాత్రికేయులకు అలాగే శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 22వ తేదీన గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లుగా గెలుపొందిన అభ్యర్థుల పదవి ప్రమాణ స్వీకరా కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

# ఫర్టిలైజర్ మొబైల్ యాప్ వినియోగంపై డీలర్లకు అవగాహన



**రామాయంపేట మేజర్ న్యూస్**

రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ నుండి యూరియా అమ్మకాలను పూర్తిగా ఫర్టిలైజర్ మొబైల్ యాప్ మరియు ఈ-పాస్ మిషిన్ ద్వారా మాత్రమే నిర్వహించాలనే నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో, ప్రత్యేకంగా రూపొందించిన ఫర్టిలైజర్ మొబైల్ యాప్ వినియోగంపై రామయంపేట రైతు వేదికలో రామయంపేట మరియు నిజాంపేట మండలాలకు చెందిన ఎరువుల డీలర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇన్‌చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ, గడిచిన సీజన్‌లో యూరియా కోసం రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొత్త పద్ధతి ప్రవేశపెట్టినట్టుగా తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ పంట, విస్తీర్ణం ఆధారంగా అవసరమైన ఎరువులను ముందుగా బుకింగ్ చేసుకొని, బుకింగ్ ఐడి ద్వారా గుర్తింపు పొందుతారు. ఆ ఐడి చూపించి ఆధార్ కార్డు, పట్టా లేదా పాస్‌బుక్ ఆధారంగా సంబంధిత ఎరువుల దుకాణంలో యూరియాను పొందవచ్చు. యాప్ ద్వారా రైతులు, డీలర్లు, అధికారులు ఎరువుల లభ్యతను సులభంగా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇలా పంటకు తగిన మోతాదులో మరియు సకాలంలో యూరియా సరఫరా చేయబడటంతో రైతులకు సమయానుకూలంగా ఎరువులు అందుతాయని ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో నిజాంపేట మండల వ్యవసాయ అధికారి శ్రీ సోమలింగా రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, మరియు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.



## పురుగు మందు సేవించి ఒకరు మృతి

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన బైకనీ శ్రీనివాస్(38) ప్రైవేటు డ్రైవర్ గా పని చేసేవాడు. కొన్ని నెలల క్రితం జరిగిన ఓ ప్రమాదంలో కాలు విరిగి ఇంటి వద్దే ఉంటున్నాడు. కాలు విరిగిందని ఏ పని చేయలేక పోతున్నానని తరచూ ఇంట్లో బాధ పడుతుండేవాడు. మనస్తాపం చెందిన అతను జీవితంపై విరక్తి చెంది బుధవారం ఇంట్లో నుంచి పొలం వద్దకు వెళ్లాడు. పురుగు మందు సేవించి అవస్థ పడుతుండగా స్థానికులు గమనించి చికిత్స కోసం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి సమయంలో మృతి చెందాడు. మృతుడి భార్య ఎలీషా ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా సంతోష్ రెడ్డి.



**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా మండలంలోని ఇస్లాంపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి ఫోరమ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉప అధ్యక్షురాలిగా కిష్టాపూర్ సర్పంచ్ చుక్క హిమబిందు శ్రీశైలం ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా గణపురం సర్పంచ్ సబ్బని వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఎనిమిది మంది సర్పంచులు మరియు ముఖ్యఅతిథిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి నాచారం దేవాలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా ,,మాజీ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ మాజీ నందల శ్రీనివాస్, చిన్న నాగరాజుగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన్న గారి భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కోడి ప్యాక నారాయణ గుప్తా, జిన్న భగవాన్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేద్దాం..

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...



**దుబ్బాక మేజర్ న్యూస్...**

నూతనంగా విజయం సాధించిన సర్పంచులకుఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధి కోసం ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. సర్పంచ్ గా ఏ పార్టీ నుంచి గెలిచినప్పటికీ ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. గత రెండేళ్లు గా గ్రామ పంచాయతీ పాలక వర్గం లేకపోవడంతో గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయని పారిశుధ్యం వీధి లైట్లు తాగునీటి సమస్యలపై సత్వరం దృష్టి సారించాలని ఆయన కోరారు. కేసీఆర్ హాయంలో కేటాయించిన విధంగా ప్రత్యేక నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించాలని ఆయన కోరారు.

## యూరియా బుకింగ్ యాప్ పై శిక్షణ నిర్వహించిన వ్యవసాయ అధికారి

**దుబ్బాక మేజర్ న్యూస్....**

దుబ్బాక ముడిపాలిటిలోని రైతువేదికలో గురువారం రోజున దుబ్బాక డివిజన్ పరిధిలో గల డీలర్స్ కు వ్యవసాయ అధికారులకు వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా వ్యవసాయ కామిషనర్ కార్యాలయం నుండి యూరియా బుకింగ్ ఆప్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించుట జరిగిందని ఒక ప్రకటనలో దుబ్బాక వ్యవసాయ అధికారి ఏ డి ఎ మల్లయ్య తెలిపారు. ఈ కాన్ఫెరెన్స్ లో కమీషనర్ మాట్లాడుతూ ఇక నుండి రైతులు తమ యొక్క స్మార్ట్ ఫోన్ లొ యూరియా బుకింగ్ అప్ డౌన్ లోడ్ చేసుకొని తమకు కావలసిన యూరియా ను వారు వేసిన పంట విస్తీర్ణం ఆధారంగా బుకింగ్ చేసుకొని 24 గంటల లోపు వారు నమోదు చేసుకున్న డీలర్ షాప్ లొ పొందవచ్చుని తెలిపినారు . ఈ యూరియా బుకింగ్ అప్ గురించి వ్యవసాయా విస్తరణ అధికారులు డీలర్లు గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలనీ ఆదేశించారు. ఈ అప్ ఈ నెల 20 తేదీ అమలు లోకి వస్తుందని తెలిపారు. ఈ విధానంలో రైతులు వారికి నచ్చిన డీలర్ వద్ద జిల్లా లో ఎక్కడ ఐన కొనుగోలు చేయవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక డివిజన్ ఏడిఏ కె. మల్లయ్య మండల వ్యవసాయ అధికారులు మోహన్ మల్లేశం సాయి కిరణ్ సత్యాన్వేశ్ ,ప్రియా దర్శిని వ్యవసాయ విస్తరణ అధికారులు డివిజన్ డీలర్ లు పాల్గొన్నారు.



## ఆయిల్పామ్ సాగుతో అధిక ఆదాయం

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

ఆయిల్పామ్ సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని మండల వ్యవసాయ అధిక జూకల్ గ్రామ శివారులో కంటీగారి శైలజ వ్యవసాయ భూమిలో ఆయిల్పామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్రాథ సాగుకు రైతులు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వం మొక్కలకు, డ్రిప్నకు 90 శాతం రాయితీ ఇస్తుంద అధిక లాభాలు ఆర్జించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ మేనేజర్ జాన్సన్, ఫీల్డ్ ఆఫీసర్ అరుణ్ రి నాగంకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తెలిపారు. ఈ పంట సాగుతో ఇతర పంటల కంటే ఉతరులు పాల్గొన్నారు.



# భక్తుల నడుమ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవం...

## జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే పూజలు...
## ఆధ్యాత్మిక వాతావరణం...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరం బండ గ్రామంలో గురువారం నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంప్రదాయ పద్ధతులు జాతర వేడుకల నిర్వహణ, భక్తుల సందడి నడుమ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రజల శాంతి సౌభాగ్యం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్ ముదిరాజ్, అంతిరెడ్డి, బండి శంకర్, ఆలయ కమిటీ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శివన్నగూడెంలో వినోద్ నాయక్ విజయం

## భారీ మెజారిటీతో వరుసగా రెండోసారి సర్పంచ్‌గా ఎన్నిక



**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో యువ నాయకుడు వినోద్ నాయక్ శివన్నగూడెం గ్రామ సర్పంచ్‌గా వరుసగా రెండోసారి భారీ మెజారిటీతో విజయం సాధించారు. నానమ్మ హామీని భాయ్ తాజా మాజీ సర్పంచ్‌గా ఐదేళ్ల పాటు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో, ఆమెను ఆదర్శంగా తీసుకున్న వినోద్ నాయక్ మరోసారి గ్రామ ప్రజల విశ్వాసాన్ని చూరగొని గెలుపొందడం విశేషంగా నిలిచింది.గెలుపు అనంతరం వినోద్ నాయక్ మాట్లాడుతూ, గ్రామస్తులు తనపై ఉంచిన నమ్మకాన్ని వృథా చేయనని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. శివన్నగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తానని, గ్రామస్తుల సహకారంతో అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తానని చెప్పారు.ఈ సందర్భంగా మీడియా మిత్రుల బృందం వినోద్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# యూరియా కోసం ప్రత్యేక యాప్..!

## సెల్ ఫోన్ లింక్ తప్పని సరి
## రైతులకు, ఫర్టిలైజర్ల డీలర్లకు వ్యవసాయ అధికారుల సూచన

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



ఇక మీదట రైతు యూరియా కొనాలనుకుంటే యాప్ ద్వారా బుక్ చేసుకోవల్సిందే. అయితే ఇందు కోసం పట్టాదారు పుస్తకం, సెల్ నెంబర్ ఉంటే సరిపోతుంది. కాని ఒక వేళ సెల్ నెంబర్ లింక్ లేకుంటేవ్యవసాయ విస్తీర్ణ అధికారుల వద్దకు వెళ్లి లింక్ చేసుకోవాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం నాడు మండల కేంద్రమైన న్యాల్కల్ రైతు వేదికలో ఫర్టిలైజర్ల డీలర్లతో వ్యవసాయ అధికారులు సమావేశం నిర్వహించి కొత్తగా తీసుకవచ్చిన యూరియా యాప్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఎన్ని యూరియా బస్తాలు ఉన్నాయో కూడా ఈజీగా తెలుసుకునేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. అలాగే వరి, పత్తి , మొక్క జొన్న , మిర్చి , ఇతర పంటలు ఎన్ని ఎకరాలు వేస్తున్నారో దాన్ని బట్టి యూరియా సప్లై ఉంటుందంటున్నారు. యూరియా ఎక్కువ కావాలని వేసే పంట కాకుండా మరో పంట అని టిక్ చేస్తే.. పంట కొనే సమయంలో ఇబ్బంది అవుతుందని, అందుకు అసలైన పంటను మాత్రమే సెలెక్ట్ చేసుకోవాలని సూచించారు. చిన్న సన్నకారు రైతులకు ఒకే విడతలో యూరియా తీసుకోవచ్చున్నారు. చిన్న రైతులను ఇబ్బంది పెట్టొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

## అధికారులను అభినందించిన కలెక్టర్



ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించినందుకు ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి ప్రశంసలుగ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా కొండాపూర్ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది జిల్లా కలెక్టర్ ప్రావీణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవోతో పాటు కార్యాలయ సిబ్బంది కలెక్టర్‌కు పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్యం మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఎన్నికలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ నుంచి లెక్కింపు వరకు అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని ప్రశంసించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలకమైనవని, వాటిని ప్రశాంతంగా నిర్వహించడం అధికారుల కర్తవ్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థంగా చేరవేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణలో విశేష సేవలందించిన అధికారులను ఆమె అభినందించారు. కలెక్టర్ ను కరిసిన వారిలో ఎంపీడీవో సౌమ్యశ్రీ ఎం పి ఓ శ్రీనివాస్ సూపరిండెంట్ వేణుగోపాల్ పంచాయతీ కార్యదర్శులు నర్సమ్మ. రాణి హంసలేఖ. లావణ్య. రజిని . ప్రసన్న. ప్రియదర్శిని. ఝాన్సీ రాణి. అరుణ. రఘువీర్ గౌడ్. నవీన్. ప్రణీత్. సతీష్. ఓం ప్రకాష్. కిషోర్. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# సోనియా, రాహుల్ పై అక్రమ కేసులు కొట్టివేత, బీజేపీ కి ఇది చెంపపెట్టు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

కుట్రలతో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, యువనేత రాహుల్ గాంధీలపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయడం పట్ల కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు కేసులు కొట్టివేత బీజేపీ కి చెంప పెట్టులాంటిదని టీపీసీసీ కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ అన్నారు. గాంధీల కుటుంబ చరిత్రను చెరిపేయడానికి బీజేపీ కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ పై బీజేపీ కుట్ర రాజకీయాలను నిరసిస్తూ సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద రాస్తా రోకో చేపట్టారు. బీజేపీ కుట్ర రాజకీయాలను ఎక్కడికక్కడ ఎండగడతామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. బీజేపీ ప్రభుత్వంలోని ప్రధానిమోదీ, అమిత్ షాలు కక్ష్య పూరితంగా సోనియాగాంధీ రాహుల్ గాంధీపై ఈడీ, సీబీఐలతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థలు వాడుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులు, సీడీసీ చైర్మెన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్, షఫీ, నాగరాజ్, వెంకట్ రాజ్, ఆరిఫ్, బాబు, అరుణ్, మహేష్ లాల్, అర్జున్, నరేన్, కసిని రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల బుకింగ్ యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమం



**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని రైతు వేదిక లో గురువారం వ్యవసాయ అధికారిని గారి ఆధ్వర్యంలో ఎరువుల డీలర్లకు మరియు వ్యవసాయ శాఖ స్టాఫ్ కు రాయికోడ్ రైతు వేదిక కేంద్రంగా అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యాంశాలు ప్రస్తుత సీజన్ నుంచే ఎరువుల పంపిణీకి ప్రత్యేక మొబైల్ యాప్ ఈనెల 20 నుంచి ప్రయోగాత్మకంగా అమలుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశం ఇకపై రైతులు యూరియా కోసం సమయాన్ని కేటాయించాల్సిన అవసరం లేదని అవసరమైన కోటాను ఇంటి వద్ద నుంచే ముందస్తుగా బుక్ చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉంటుందని చెప్పారు ఈ యాప్ ద్వారా రైతులు తమకు సమీపంలోని డీలర్ తో పాటు జిల్లా పరిధిలోని ఇతర డీలర్ల వద్ద ఉన్న యూరియా స్టాక్ లభ్యతను తెలుసుకోవచ్చు రైతు తన పంటలకు అవసరమైన యూరియా పరిమాణం, తనకు అనుకూలమైన ఏ డీలర్ వద్ద నుంచి అయినా ముందుగా బుక్ చేసుకుని కొనుగోలు చేసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా లభిస్తుందని తెలియజేశారు. యూరియా బుక్ చేసిన అనంతరం రైతుకు ఒక బుకింగ్ ఐడి నెంబరు లభిస్తుంది ఆ బుకింగ్ ఐడి ఆధారంగా రైతు తాను ఎంపిక చేసిన డీలర్ వద్ద నుంచి యూరియాను కొనుగోలు చేయవచ్చు బుకింగ్ సమయంలో రైతు కేవలం పంట పేరు మరియు ఆ పంట సాగు విస్తీర్ణం నమోదు చేస్తే సరిపోతుంది. ఇట్టి వివరాలకు అనుగుణంగా మొత్తం యూరియా పరిమాణాన్ని ఏఏ వ్యవధుల్లో బుక్ చేసుకోవచ్చు యాప్ గనించి చూపిస్తుంది. రైతుల సౌకర్యార్థం ఏమైనా సమస్యలు ఎదురైతే పరిష్కరించేందుకు హెల్ప్ లైన్ నెంబర్లతో కూడిన వ్యవస్థ కూడా అందుబాటులో ఉంచబడింది. ఈయొక్క కార్యక్రమంలో మండల ఏవో సారిక మండల వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు ఎరువుల దుకాణ డీలర్లు పాల్గొనడం జరిగింది.

# రాజి మార్గమే రాజ మార్గం

## ఎస్ఐ సోమేశ్వరి పిలుపు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

డిసెంబర్ 21 (ఆదివారం) వరకు జరగనున్న జాతీయ మెగా లోక్అదాలత్‌ను కొండాపూర్ మండల ప్రజలు, సద్వినియోగం చేసుకోవాలని కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి కోరారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, క్షణికావేశంలో జరిగిన చిన్నపాటి తప్పులు, అనవసర వివాదాలను పరిష్కరించుకోవడానికి లోక్అదాలత్ ఒక ఉత్తమ అవకాశమని తెలిపారు. రాజీ కుదుర్చుకునే అవకాశం ఉన్న అన్ని రకాల కేసుల్లో కక్షిదారులు పరస్పర అంగీకారంతో సమస్యలను పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. న్యాయ ప్రక్రియల వల్ల కలిగే ఆర్థిక, మానసిక ఒత్తిడులను తగ్గించుకోవడానికి లోక్అదాలత్ ఎంతో ఉపయోగకరమని, రాజీ ద్వారా ఇరు వర్గాలు గెలిచినట్లే అవుతుందని అన్నారు. అనవసర గొడవలకు దూరంగా ఉండి శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. కాబట్టి, ఈ నెల 21వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ మెగా లోక్అదాలత్‌ను జిల్లా ప్రజలు, కక్షిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ సోమేశ్వరి విజ్ఞప్తి చేశారు.

# చెట్ల పోతారం పాఠశాలను తనిఖీ చేసిన ఇంచార్జ్ ఎంఈఓ



**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మండలంలోని చెట్ల పోతారం ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి విజయ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మధ్యాహ్నం భోజనం వండుతున్న తీరును, పాఠశాలల పరిసరాలు, పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. ఎఫ్ఎల్ఎన్ బోధనా పద్ధతులను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీ హామలు... గ్రామంలో కోతుల బెడదకు చెక్...

## అనంతారం గ్రామంలో కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం...

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల మేజర్ న్యూస్**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట నిలబెట్టుకున్నాడు. గుమ్మడిదల మండలం అనంతారం గ్రామంలో నిత్యం కోతులతో గ్రామస్తులు నరకం చూశారు. కోతుల సమస్యను పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కలిగించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో గోవర్ధన్ రెడ్డి తమ పార్టీ అభ్యర్థి కొమ్ము శ్రీను విజయం సాధిస్తే ఆయన తరపున కోతుల సమస్యను పూర్తిగా తొలగిస్తామని హామీ ఇచ్చారు ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి శ్రీను విజయం సాధించిన పట్ల హామీని నిలబెట్టుకున్నానని ఆయన తెలిపారు. గ్రామంలో కోతుల సంచారంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. ఇళ్ల పై కెక్కి ఆహారం వస్తువులు ఎత్తుకెళు తున్న కోతులను చూసి గ్రామస్తులు లబోదిబోమంటూ బాధపడ్డారు.

చిన్నారులు వృద్ధులు భయాందోళనకు గురయ్యారు. పచ్చటి పంటలను, టమాట తోటలను నాశనం చేసిన కోతుల గుంపులు,

పాఠశాలలకు విద్యార్థులు వెళ్లామంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేది అని అన్నారు. అనంతరం గ్రామంలో కోతుల బెడద లేకుండా చేసామని ఆయన తెలిపారు.

# రేషన్ కార్డుదారులందరికీ. ఈ-కేవైసీ తప్పనిసరి

## జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

జిల్లాలోని రేషన్ కార్డుదారులందరికీ జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) కింద అర్హులైన లబ్ధిదారులందరికీ. ఈ-కేవైసీ ప్రక్రియ తప్పనిసరిగా అమలు చేయబడుతుందని జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ కార్డుదారులు తమ ఈ-కేవైసీపూర్తి చేయకపోతే ఇ-పిఓఎస్ యంత్రం ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయడం సాధ్యం కాదని అన్నారు. అయినప్పటికీ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో 205 కొంతమంది లబ్ధిదారులు ఈ-కేవైసీ పూర్తి చేయకపోవడంగమనించబడింది. జిల్లాలోని అన్ని రేషన్ కార్డుదారులు వెంటనే తమ సమీపంలోని రేషన్ షాపు్క వెళ్లి ఈ-కేవైసీ ప్రక్రియనుపూర్తిచేయవలసిందిగాసూచించడమైనది. అని తెలిపారు. అలాగే జిల్లాలోని రేషన్ షాప్ డీలర్లు మీ యొక్క రేషన్ షాప్ ను తెరిచి ఉంచి తమ పరిధిలోని రేషన్ కార్డుదారులందరి ఈ -కేవైసీ ను 100 శాతం పూర్తిచేయించి, వారికి పూర్తి అవగాహన కల్పించవలసిందిగా ఆదేశించడమైనది. ఈ- కేవైసీ పూర్తయిన రేషన్ కార్డులకు మాత్రమే రేషన్ సరుకులు పంపిణీ చేయబడతాయి. కావున ఈ -కేవైసీ పూర్తి చేయని రేషన్ కార్డులకు రేషన్ సరుకుల పంపిణీ నిలిపివేయబడుతుంది అని స్పష్టం చేశారు.. ఈ -కేవైసీ పూర్తి చేయడంలో లబ్ధిదారులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత రేషన్ షాప్లో సహాయం అందించబడుతుందని తెలిపారు.

# ఘనంగా ఫ్రీ క్రిస్మస్ వేడుకలు

**తూప్రాన్, మేజర్ న్యూస్**



తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని తాతబాపన్ పల్లి సమీంలో ఉన్న షిలోహ్ బాప్టిస్ట్ బైబుల్ కాలేజీ (ఇండిపెండెంట్ బాప్టిస్ట్ చర్చ్) లో గురువారం ఫ్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బైబిల్ కాలేజీ ప్రిన్సిపాల్, ఫాస్టర్ సల్మాన్ రాజ్ క్రీస్తు సందేశాన్ని, విలువైన వాక్యాలను ప్రజలకు ఉపదేశించారు. అక్కడికి హాజరైన భక్తులు ఏసు క్రీస్తు నామ స్మరణతో తన్మయం పొందారు. అక్కడి ప్రాంగణమంతా క్రీస్తు నామాలతో మార్మోగింది. అనంతరం ఫ్రీ క్రిస్మస్ వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి ఫ్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రీస్తును స్తుతిస్తు ఆర్కెస్ట్రా బృందం ఆధ్వర్యంలో భక్తులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు న్యూటన్ మోజెస్ పిట్ట, డాక్టర్ సల్మాన్ రాజ్, సభాధ్యక్షులు ప్రభుదాస్ పంగ, తిమోతి, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం సాగుపై అసహనం

## జిల్లా కలెక్టర్.....హైమావతి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......



జిల్లాలో ఈ సంవత్సరం 6500 ఎకరాల లక్ష్యానికి గాను 2998 ఎకరాల శాంక్షన్ 1536 ఎకరాలు మాత్రమే ప్లాంటేషన్ పూర్తి చేశారని ఆశించిన స్థాయిలో ఆయిల్ ఫామ్ సాగు లేదని జిల్లా కలెక్టర్ హైమావతి గురువారం రోజున జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని ఉద్యానవన శాఖ,ఆయిల్ ఫ్రైడ్ , మైక్రో ఇరిగేషన్ కంపెనీ అధికారులతో నిర్వహించిన సమావేశంలో అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ పూర్తి అయినందున రైతులు రబీ సీజన్ కి సన్నద్ధం అయ్యేలోపు జిల్లాలోని ప్రతి ఒక్క రైతుని కలిసి ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ప్రతి ఒక్క అధికారి పని చెయ్యాలని ఆదేశించారు. ఈ వారం మొత్తం స్పెషల్ డ్రైవ్ గా తీసుకుని ఒక ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామంలో రైతులతో సమావేశాలు నిర్వహించి ఇచ్చిన టార్గెట్ తప్పనిసరిగా చేరుకోవాలని ప్రతి రోజు పని తీరును పర్యవేక్షణ చెయ్యాలని డిఎచ్ఓ సువర్ణ నీ ఆదేశించారు. గ్రామాల్లో సమావేశాలలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు చేస్తూ ఆదాయం పొందుతున్న రైతులతో వారికి ప్రోత్సాహం సక్సెస్ స్టోరీలు , ఆయా జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాలను చూసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చిన రైతులు త్వరగా ఫిట్టింగ్ ప్లాంటింగ్ చెయ్యాలని తెలిపారు. అలాగే డ్రిప్ డిడి సైతం కట్టించి డ్రిప్ పెట్టించాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకం అని రెండు సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చు అని మూడవ సంవత్సరం నుండి ఆయిల్ ఫామ్ గెలలు వస్తాయని నాలుగో సంవత్సరం నుండి పంట వస్తుందని రైతులకు ఒక నమ్మకం కలిగించేలా ప్రతి ఒక్క అధికారి పని చెయ్యాలని ఆదేశించారు. ఆయిల్ ఫామ్ కర్మాగారం మన జిల్లాలోని ఉన్నందున ఎక్కువ మొత్తంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేయించాలని విధుల్లో నిర్లక్ష్య భవిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.




# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సిద్ధిపేట ప్రతినిధి/ నారాయణరావు పేట,మేజర్ న్యూస్......

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి గురువారం రోజున సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఓపి రిజిస్టర్ రాయడం సరిగ్గా లేనందున అసహనం వ్యక్తం చేశారు. రికార్డు చక్కగా మెయింటెన్ చెయ్యాలని ఆదేశించారు. మొక్కుబడిగా రాస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పిఎచ్ సి మైనర్ రిపేర్లు త్వరగా పూర్తి చేయించేలా కాంట్రాక్టర్ తో మాట్లాడాలని మెడికల్ ఆఫీసర్ కు తెలిపారు. పిఎచ్ సి లో మెడిసిన్, వైద్య పరికరాలు ఇతరత్ర అన్ని ఉండేలా చూసుకోవాలని పిఎచ్ సి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య అందించేలా మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బంది పని చెయ్యాలని ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీ లో గల ఆయుష్ ఆరోగ్య మందిర్ ను సందర్శించారు. ఆయుష్ కేంద్రంలో చేస్తున్న సేవలు గురించి ఆరా తీశారు. ఆయుష్ సేవలు విస్తరించాలని డాక్టర్ కి తెలిపారు.



# అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.......

## పోలీస్ కమీషనర్....... విజయ్ కుమార్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....



ఈ నెల 21న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమీషనర్ విజయ్ కుమార్ గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. చిన్న చిన్న కంపౌండబల్ కేసులలో కోర్ట్ చుట్టూ తిరుగుతున్న ప్రజలకి ఇదొక మంచి అవకాశమని అన్నారు. రాజీ పడ దగిన కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ దగిన కేసులలోని నిందితులు , ఫిర్యాదీదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ ని లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి రాజి పడవచ్చునని తెలిపారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని , డబ్బులను వృధా చేసుకోవద్దన్నారు. పోలీస్ అధికారులు ప్రతి పోలీస్ స్టేషన్లో రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పిస్తున్నారనీ అన్నారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలియజేశారు.

# పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం.....

కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..

పాఠశాలల్లో కంప్యూటర్ విద్య విద్యార్థుల కేరిర్ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఎస్.సి.ఇ.ఆర్.టి డైరెక్టర్ గాజర్ల రమేష్ అన్నారు. కుకునూరుపల్లి మండలం చిన్నకిష్టాపూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ యొక్క ప్రాథమిక జ్ఞానం పిల్లలకు మరింత జ్ఞానాన్ని అన్వేషించడానికి సహాయపడుతుందని అన్నారు. కంప్యూటర్ ల్యాబ్ కు సహకరించిన ఐడిబిఐ బ్యాంకు వారి ఆర్థిక సాయంతో పది కంప్యూటర్లు, మరియు టేబుల్స్ కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న శ్రీనివాస్ 40 వేల రూ,ఆర్థిక సాయం అందించిన వారిని అభినందించారు. అలాగే ప్రాథమిక పాఠశాలను ఎఫ్ఎల్ఎన్ అమలవుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. అభ్యాస స్థాయిపై ఉపాధ్యాయులతో చర్చించారు. కార్యక్రమంలో ఎంఈఓ బచ్చల సత్తయ్య చెన్న శ్రీనివాస్ బండి అశోక్ ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి మొదటి అడుగేసిన వార్డు సభ్యులు....

మిరుదొడ్డి, మేజర్ న్యూస్.....




మండల కేంద్రంలోని ఆరవ వార్డు సభ్యులు మద్దెల రాజు తనదైన శైలిలో ప్రమాణ స్వీకారం కాకుండానే అభివృద్ధికి మొదటి అడుగువేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నీటి కొరతను తీర్చడానికి పోచమ్మ దేవాలయం వద్ద గురువారం రోజున బోరు మోటారును అమర్చి గ్రామ ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి గెలిపించిన వార్డు ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ప్రజా సేవకై అన్నింటిలో ముందుంటానని హామీ ఇచ్చారు. ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడంలో గ్రామ సర్పంచ్ కు సహకరిస్తానని అన్నారు.

# ఫర్టిలైజర్ యాప్‌పై అవగాహన సమావేశం



**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు మండలంలోని కొలనుపాక రైతు వేదికలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యేక ఫర్టిలైజర్ యాప్‌పై అవగాహన వీడియో కాన్ఫరెన్స్ సమావేశం జరిగింది. రాష్ట్రస్థాయిలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి నిర్వహించిన ఈ సమావేశానికి కొలనుపాక రైతు వేదిక నుండి వ్యవసాయ శాఖ అధికారులు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.ఎరువుల పంపిణీలో పారదర్శకత తీసుకురావడం మరియు గత సీజన్లో యూరియా పంపిణీలో ఎదురైన సమస్యలను నివారించడమే లక్ష్యంగా ఈ యాప్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ డిసెంబర్ 20వ తేదీ నుంచి ఫర్టిలైజర్ యాప్ అందుబాటులోకి వస్తుందని,అదే తేదీ నుంచి యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే నిర్వహించబడతాయని తెలిపారు.రైతులు,డీలర్లు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్,టెక్నికల్ ఏవో సుజాత,ఆలేరు మండలం ఏఈవోలు,ఎరువుల దుకాణాల డీలర్లు రైతులు పాల్గొన్నారు.

## మండలంలో గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు





**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్** :మండలపరిధిలో 10 గ్రామపంచాయతీలలో జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించిన గ్రామసర్పంచుల అభ్యర్థులు వీరే. వేపల సింగారం గ్రామ సర్పంచ్ గా చక్కర సైదమ్మ వీరారెడ్డి ( కాంగ్రెస్), బూరుగడ్డ గ్రామ సర్పంచ్ గా యరగని రాధ నాగరాజు ( కాంగ్రెస్), మగ్రిగూడెం గ్రామ సర్పంచ్ గా షేక్ నాజియా పాషా ( కాంగ్రెస్), కర్కాల గూడెం గ్రామ సర్పంచ్ గా మచ్చ వెంకటేశ్వర్లు ( కాంగ్రెస్), లింగగిరి గ్రామ సర్పంచ్ గా మేడి సునీత రమణ ( కాంగ్రెస్), అమరవరం గ్రామ సర్పంచ్ గా కర్నాటి శిరీష వీర నాగిరెడ్డి ( కాంగ్రెస్), సీతారాంపురం గ్రామ సర్పంచ్ గా అద్దంకి సైదేశ్వర రావు ( బిఆర్ఎస్), శ్రీనివాసపురం గ్రామ సర్పంచ్ గా కట్టా శ్రీనివాసరావు ( స్వతంత్ర ), లక్కవరం గ్రామ సర్పంచ్ గా గౌవిని లింగస్వామి (టిఆర్ఎస్), గోపాలపురం గ్రామ సర్పంచ్ గా నందిగామ శ్రీను ( కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి) లు తమ ప్రత్యర్థులపై విజయం సాధించారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** హుజూర్నగర్ నియోజక వర్గంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన గ్రామ పం చాయతీ సర్పంచులకు తెలంగాణ మాజీ సర్పంచ్ల సంఘం నాయకులు సుంకర క్రాంతి కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల అండదండలతో సర్పంచులుగా గెలిచి నప్పటికీ గ్రామ ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందేలా , గ్రామాభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులతోపాటు స్థానిక శాసనసభ్యుల, శాసనమండలి సభ్యుల, పార్లమెంటు సభ్యుల ప్రత్యేక నిధుల నుండి,జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక నిధుల నుండి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం నిధులు సమకూర్చటంతో పాటు, ప్రాధాన్యత గల అభివృద్ధి పనులు చేయటంలో ముందుండాలని ప్రజల మన్ననలు పొందాలని కోరారు.

## సర్పంచ్ ఎన్నికలలో జయభేరి మోగించిన కాంగ్రెస్

నేరేడుచర్ల, మేజర్ న్యూస్: నేరేడుచర్ల మండలంలో బుధవారం జరిగిన మూడో విడత గ్రామసర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవమైన మూడు గ్రామ పంచాయతీలతో కలుపుకొని మొత్తం 14 గ్రామపంచాయతీ లను కైవాసం చేసుకుని తన సత్తా చాటింది. మండలంలో మొత్తం 19 గ్రామ పంచాయతీలు ఉండగా 14 గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోగా, ఐదు గ్రామపంచాయతీలను బిఆర్ఆర్ పార్టీ గెలుచుకుంది. 1.పులగం బండ తండా- బానోతు మంగ (కాంగ్రెస్) ఏకగ్రీవం. 2.పత్తేపురం- ఎదుర సుజాత (కాంగ్రెస్) ఏకగ్రీవం. 3.బూర్గుల తండా- మాలోతు నాగు నాయక్ (కాంగ్రెస్) ఏకగ్రీవం. 4. యల్లారం -దిండిగాల వనజ (కాంగ్రెస్) 5.జానలదిన్నె-గజ్జి సరిత (కాంగ్రెస్) .6.చిల్లేపల్లి- కొడిద అపర్ణ (కాంగ్రెస్) 7. మేడారం- పారేపల్లి సత్యనారాయణ (కాంగ్రెస్) 8. వైకుంఠపురం -బెజ్జం భవాని (బీఆర్ఎస్). 9.బక్కయ్య గూడెం -శానం సుభద్ర రామయ్య (బీఆర్ఎస్)10. దాచారం -చింతకుంట్ల వీరారెడ్డి (బీఆర్ఎస్). 11. కల్లూరు -చలసాని మంజుల (కాంగ్రెస్) 12. కందుల వారి గూడెం -ఊట్కూర్ మాధవరెడ్డి (కాంగ్రెస్). 13.ముకుందాపురం- పల్లె ఎల్లమ్మ (బీఆర్ఎస్). 14. సోమారం -రహీముద్దీన్ (కాంగ్రెస్)15. పెంచికల్ దిన్నె-నర్సింగ్ చిన్న సోములు (బీఆర్ఎస్). 16. దిర్శించర్ల-బుర్రి శ్రీను (కాంగ్రెస్)17. లాల్ లక్ష్మీపురం -పర్వతం చిన్న వెంకన్న (కాంగ్రెస్). 18. రాళ్లవారిగూడెం -బానోతు విజయ (కాంగ్రెస్). 19.బోడల్ దిన్నె -వంగాల సుజాత (కాంగ్రెస్) సర్పంచ్ అభ్యర్థులుగా గెలిచారు.

## సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

### ు1180 ఓట్ల మెజార్టీ సాధించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి యరగాని రాధ నాగరాజు



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. ఎన్నికల ఫలితాల్లో గ్రామంలో ఉన్న 12 వార్డులకు గాను 12 వార్డులు కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు విజయం సాధించారు. సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలబడిన యర గాని రాధానాగరాజు ప్రత్యర్థి పై 1180 ఓట్లతో మెజార్టీ సాధించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ గా గెలుపొందిన రాధా నాగరాజు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాధా నాగరాజు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధికఅరుణ్ కుమార్ దేశ్ ముఖ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో తమకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సర్పంచ్ సుధాకర్ ని అభినందించిన ఎమ్మెల్యే



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండల కేంద్రంలో బుధవారం జరిగిన మూడవ విడత స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పులికంటి సుధాకర్ 249 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ ని కలిశారు. గెలిచిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి.నన్ను నమ్మి కాంగ్రెస్ పార్టీ తరుపున బలపరిచినందుకు గాను ఎమ్మెల్యే బాలునాయక్ కు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య ని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ సర్పంచి సుధాకర్ ని,ఉప సర్పంచ్ ఎలిజర్ల శ్రీను ని అభినందించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కి సర్పంచ్ సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు.నా విజయానికి కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు,గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేసి మండలంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ ఎలిజర్ల శ్రీను, మాజీ ఎంపీటీసీలు గిరి యాదయ్య,అన్నపురెడ్డి వెంకటయ్య,సీనియర్ నాయకులు పలుస శంకరయ్య,ముక్కమల్ల శ్రీను,వెంకటయ్య,శేఖర్, శ్రీను,నాగరాజు,హరీష్, సైదయ్య,ఎల్లయ్య పాల్గొన్నారు.

## 5 గ్రామాలలో రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఉపసర్పంచ్ ఎన్నికలు



**మిర్యాలగూడ మేజర్ న్యూస్:** మిర్యాలగూడ మండలంలోని ఐదు గ్రామాలలో రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించి వెంకటాద్రిపాలెం దాసరాజు.అంజయ్య,అవంతిపురం ఉప్పుతల మహేష్, ములకలకాల్ వ షేక్ జానీ పాషా,రాయినపాలెం చిలుకల సతీష్,సీత్యతండా ధనావత్ మంగ్యా లకు ఉపసర్పంచులు గా నియామక పత్రాలను అందజేయడం జరిగిందని సహాయ ఎన్నికల అధికారి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రమేష్ జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య రిటర్నింగ్ అధికారులు బొలిశెట్టి బిక్షపతి జి గోపయ్య ధర్మనాయక్, వీరయ్య, రాజు కృష్ణ కాంత్, చంద్రయ్య, ఉస్మాన్ కురువానాయక్ పాల్గొన్నారు.ద

## తీదేడు సర్పంచ్ గా ఉలుపాల స్వప్న



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం తీదేడు గ్రామ సర్పంచ్ గా 460 ఓట్ల మెజారిటీతో అఖండ విజయాన్ని అందించిన గ్రామ ప్రజలకు సర్పంచ్ ఉలుపాల, స్వప్న శేఖర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామప్రజలందరికి అందుబాటులో ఉంటానని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఫథకాల అమలు విషయంలో పక్షపాతం లేకుండా వ్యవహరిస్తమన్నారు. తనకు ఓటేసి గెలిపించిన గ్రామ ప్రజలకు, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## రోటిగడ్డ తండా సర్పంచ్ గా రాజు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** ద చింతపల్లి మండలం రోటి గడ్డ తండా సర్పంచిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నేనావత్. రాజు అఖండ మెజార్టీతో గెల్పొందారు.ఈసందర్భంగా గ్రామములో మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపు కున్నారు. ఉప సర్పంచ్ గా ఇస్లావత్. నవీన్ , వార్డు నెంబర్లుగా . నేనావత్. పకీర , ఇస్లావత్. పాప్లి నేనావత్.వంశి,. నేనావత్. గమ్మా ,,గత ఐదు సంవత్స రాలుగా ఎంతో ఇబ్బంది పడ్డామని ఇప్పుడు మా ఊరికి రాజు గెలుపుతో ఉపశమనం కలిగిందని బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు ఇస్లావత్. చందర్, గ్రామ ప్రజలు పలువురు సర్పంచ్ రాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

## మౌలిక సదుపాయాలు గాలికొదిలి....

# బిల్డర్ల దందా....

**బిల్డర్ల అక్రమ లే అవుట్లు... మురుగు బారిన పడ్డ కాలనీ...**
**డ్రైనేజ్ లేక ఇల్లముందే పారుతున్న మురుగు...**
**హెచ్ఎండిఏ లే ఔట్లో సౌకర్యాలు కరువు...**
**నిర్మాణం కాకముందే ప్లాట్ల విక్రయాలు...**
**అధికారులు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది...**
**అమీన్ పూర్ చక్రపురి కాలనీలో కొనసాగుతున్న దందా....**

అమీన్ పూర్ మేజర్ న్యూస్

అమీన్ పూర్ చక్రపురి కాలనీలోనీ ద్వారకా నగర్ లో పడకేసిన పారిశుధ్యం, నిత్యం మురుగుతో కాలనీ ప్రజలం సహవాసనం చేస్తున్నాం. హెచ్ఎండిఏ లే అవుట్ లతో నిర్మించిన కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు ఏమీ లేవని బాధితులు లబోదిబోమంటున్నారు. సుమారుగా 40 కుటుంబాలు గత సంవత్సరం నుండి డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం, వర్షం పడితే మురుగునీరు రోడ్లపై



ప్రవహిస్తుంది. డ్రైనేజ్ వాటర్ మళ్లీ తిరిగి ఇళ్లలోకి వస్తుంది.తాగునీరు పైప్ లైన్లు సక్రమంగా ఏర్పాటు కాలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేసిన పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు అని వాపోయారు.సీసీ రోడ్లు లేక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్న కాలనీ ప్రజలు,వీధి దీపాలు సరిగా పనిచేయక భద్రత సమస్యలు సరిగా లేకుండా రోడ్లపై రాత్రి వేళలో బయటకు వెళ్దామంటే రోడ్లపై పాములు సంచరిస్తున్నాయని భయభ్రాంతులకు గురవుతున్నాం అని తెలిపారు.ఫైర్ సేఫ్టీ అత్యవసర వాహనాలకు సరైన మార్గాలు లేక సతమతం అవుతున్నాం అని అన్నారు.అధికారుల పర్యవేక్షణ లోపంతో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇటీవల అమీన్పూర్ మున్సిపల్ జిహెచ్ఎంసిలు విలీనమైంది కాబట్టి ఉన్నత అధికారులు కాలనీలపై దృష్టి పెట్టాలని వేడుకుంటున్నారు.

బిల్డర్ల ఇష్టారాజ్యం....

హెచ్ఎండిఏ పరిధి అంటూ బిల్డర్లు ప్లాట్లు ఇల్లు అమ్మకాలు, అనుమతుల పేరుతో అమాయకుల నుంచి భారీగా పైసలు వసూలు,

మౌలిక సదుపాయాలు లేకపోయినా హామీలతో మోసం,లేఅవుట్ అభివృద్ధి చేయకుండా చేతులు దులుపుకున్న బిల్డర్లు.

హెచ్ఎండిఏ పేరు చూపించి నమ్మించి కొనుగోలుదారులను బోల్తా కొట్టించిన వైనం. డ్రైనేజ్ రోడ్లు నీటి సౌకర్యాలు కాగితాలకే పరిమితం. ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్న నిర్మాణాలు, ఆపే నాథుడే కరువయ్యారు అని వాపోతున్నారు.

# మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రికి డా. అల్లాని కిషన్ రావు పేరు పెట్టాలి..

## తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి ఇరిగిజ్జ మురళీ కృష్ణ డిమాండ్

కలెక్టరేట్ మేజర్ న్యూస్.

పటాన్‌చేరు ప్రాంత ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన పర్యావరణ యోధుడు దివంగత డా. అల్లాని కిషన్ రావు సేవలను గుర్తిస్తూ, నూతనంగా నిర్మించిన మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రికి ఆయన పేరు పెట్టాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి, జనం బాట %-% సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఇరిగిజ్జ మురళీ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పటాన్‌చేరు అంటే పరిశ్రమలు, కాలుష్యం, ఆరోగ్య సమస్యలు రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యం కోసం న్యాయస్థానాల దాకా పోరాడి, జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్ జి టీ) తీర్పు ద్వారా పరిశ్రమల నుంచి సి ఎస్ ఆర్ నిధులు సాధించడంలో దివంగత డా. అల్లాని కిషన్ రావు కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన నిరంతర పోరాట ఫలితంగానే వందల కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో పటాన్‌చేరు ప్రాంతంలో నూతన మల్టీ



స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం సాధ్యమైందని తెలిపారు.పటాన్‌చేరు ప్రాంతంలోనే జన్మించిన డా. అల్లాని కిషన్ రావు పదవి, పేరు కోసం కాకుండా ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం నిజాయితీగా పోరాడిన మచ్చలేని నాయకుడని మురళీ కృష్ణ అన్నారు. అలాంటి వ్యక్తి పేరును ఆస్పత్రికి పెట్టడం ద్వారా ఆయన సేవలకు తగిన గౌరవం లభించడమే కాకుండా, రాబోయే తరాలకు ప్రజల కోసం పోరాడితే మార్పు సాధ్యమనే సందేశం అందుతుందని పేర్కొన్నారు.ఈ అంశంపై పటాన్‌చేరు ప్రజల తరపున శ్రీమతి కల్వకుంట్ల కవిత సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాయగా, తెలంగాణ జాగృతి నాయకులు కలెక్టర్‌ను కలిసి ఆ లేఖను స్వయంగా అందజేశారని తెలిపారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ ప్రతిపాదనను వైద్య విధాన పరిషత్ కమిషనర్‌కు సిఫారసు చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు రాజేంద్ర ప్రసాద్ మిశ్రా, బస్తెపురం పోచయ్య, మేధావుల ఫోరం నాయకులు రెడ్డిబోయిన భిక్షపతి పాల్గొన్నారు.

# నేడు ఉచిత కాలేయ వైద్య శిబిరం

జిన్నారం మేజర్ న్యూస్:

జిన్నారం మున్సిపల్ పరిధిలోని పేద ప్రజలకు ఉచిత కాలేయ వైద్య శిబిరాన్ని నేడు ఉదయం 8:30 కు జిన్నారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు జిన్నారం మున్సిపల్ కమిషనర్ సిహెచ్. తిరుపతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ ఏఐజి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కాలేయ ఆరోగ్య పరీక్షా శిబిరంలో అందించే సేవలను జిన్నారం మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# క్లెయిమ్ చేసుకోని ఆర్థిక ఆస్తుల కోసం 3 నెలల ప్రత్యేక కార్యక్రమం

## 'మీ డబ్బు మీ హక్కు"
## డిసెంబర్ 20న సంగారెడ్డిలో ఉమ్మడి శిబిరం




సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి...

.క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు “మీ డబ్బు మీ హక్కు” అనే ఇతివృత్తంతో మూడు నెలల ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ (ఎల్డిఎం) తెలిపారు.ఇట్టి జాతీయ స్థాయి కార్యక్రమాన్ని గౌరవ కేంద్ర ఆర్థిక మంత్రి 2025 అక్టోబర్ 4న గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్‌లో ప్రారంభించారని, ఇది 2025 అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు.బ్యాంకుల్లో క్లెయిమ్ చేసుకోని పొదుపు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు తదితర ఆర్థిక ఆస్తులపై ప్రజలకు అవగాహన కల్పించి, వాటిని సులభంగా క్లెయిమ్ చేసుకునే అవకాశం కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు.ప్రజల ఆర్థిక హక్కులను కాపాడాలనే ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎంసీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్ఆర్‌డీఏ, బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ సంస్థలు కలిసి ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తున్నాయని వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో దశలవారీగా జిల్లా స్థాయిలో ఈ శిబిరాలు నిర్వహించబడుతున్నాయని, అందులో భాగంగా డిసెంబర్ 20న సంగారెడ్డి జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోనిఆడిటోరియంలో ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఉమ్మడి శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.క్లెయిమ్ చేసుకోని ఆర్థిక ఆస్తుల నిజమైన యజమానులు ఈ శిబిరానికి హాజరై సంబంధిత బ్యాంకు శాఖలు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ సంస్థలు, స్టాక్ బ్రోకరేజీ సంస్థలు లేదా ఆన్‌లైన్ స్టాక్ బ్రోకర్లను సంప్రదించి తమ ఆస్తులను పొందవచ్చని సూచించారు.అలాగే, బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలను ఆర్‌బీఐ నిర్వహిస్తున్న“ఉద్గమ్”వెబ్‌సైట్ https://udgam.rbi.org.in ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ హక్కైన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందాలని ఎల్ డి ఎం విజ్ఞప్తి చేశారు.

# మరో కార్మికుడు మృతి

తూప్రాన్ మేజర్ న్యూస్



డిసెంబర్ 18: మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రంగాయపల్లి ఎంఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో మంగళవారం జరిగిన బాయిలర్ బట్టి పేలుడులో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో కార్మికుడు అర్ధరాత్రి మృతి చెందాడు.అయితే అతను బీహార్ రాష్ట్రానికి చెందిన రాజేష్ పాండేగా గుర్తించారు.కాగా మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు ఉన్నాడు.ఎంఎస్ అగర్వాల్ పేలుడు ఘటనలో మృతుల సంఖ్య రెండుకు చేరుకోవడంతో కంపెనీ యజమాని పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని గ్రామస్తులు, సిపిఎం నాయకులు కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు.